# దూదేకుల సిద్ధయ్యగారి తత్త్వం ఒకటి

ఏ కులమని నను
వివరమడిగితే
ఏమని దెల్పుదు
లోకులకూ!
లోకులకూ!
పలుగాకులకూ!
దుర్మార్గులకూ
ఈ దుష్టులకూ!

పాలభాగమున
ఏలలుబాడుచు
భావముకన్నది
నా కులము!

ఇంటిలోపలను

ఇల్లుగట్టుకుని

మంటలోపల

రాట్నంపెట్టుకు

కంటిలోపల

కదురుపెట్టుకు

ముక్కులోపల

యేకుపెట్టుకు

చెవులో బారా

చేతికిదీసుకు

నారాయణయను

నరము తీసుకుని

అష్టాక్షరియను

తడికవేసుకుని

పంచాక్షరియను

పంచదీసుకుని

తధిమి తధిమి

గబదెబ గబదెబ

ఏకినకులమె

మాకులము!

ఏకిన ఏకులు

పేకిన పిందెలు

లోకమంతనొక

పాకము చేసుకు

ఏకినకులమే

మాకులము!

రొమ్మున లక్ష్మి

చీరగట్టుకుని

చక్కగ సిరి

పావడ దొడిగి

ఆనందమైన

వీరబ్రహ్మ
శాల్వకప్పుకొని
నిండియున్నదే
నా కులము!
ఒంటరిగాదె
నా కులము!

ఏ కులమని నను
వివరమడిగితే
ఏమని దెల్పుదు
లోకులకూ!
లోకులకూ!
పలుగాకులకూ!
దుర్మార్గులకూ
ఈ దుష్టులకూ!

Keywords: tattvam, tattvAlu, telugulO tattvam, vEdAntam pATalu, vEdAntam paaTalu, vEdAnta pATa, vEdAntika tattvAlu, dUdEkula siddhayya, lOkulu, durmArgulu, dushTulu, vivaramu, kulamu